మాజీ కౌన్సిలర్‌కు నేతల నివాళి



శివలింగారెడ్డికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు బండి రమేష్

ఫతేనగర్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ సర్కిల్ పరిధి భరత్‌నగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ శివలింగారెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. భరత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తా



పీవీ ఎన్‌క్లేవ్ కమిటీ సభ్యులతో చర్చిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పీవీ ఎన్‌క్లేవ్‌లో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ అన్నారు. ఆదివారం ఉదయం డివిజన్ నాయకులతో కలిసి పీవీ ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో డ్రైనేజీ, వీధి దీపాల సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని బస్తీవాసులు కోరడంతో స్పందించిన కార్పొరేటర్ విషయం అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు జగదీష్, కృష్ణ, మినీ పాండే, రవి, నారాయణరావు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

23న గాయత్రీనగర్ సంక్షేమ సంఘానికి ఎన్నికలు

అల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘానికి ఈనెల 23న ఎన్నికలు జరగనున్నాయని సంఘం ప్రతినిధి ఏ.విఠలయ్య తెలిపారు. మొత్తం 1200 పైచిలుకు సభ్యులు ఉన్న ఈ సంఘానికి ఎన్నికల సందర్భంగా నేటి నుంచి ప్రక్రియ మొదలు కానుంది. నామినేషన్ పత్రాల అమ్మకాలు, 11,12 తేదీల్లో వాటి స్వీకరణ, 13న నామినేషన్ పత్రాల స్క్రూటినీ, ఉపసంహరణకు మార్చి 14 చివరి తేదీ అని పేర్కొన్నారు. ఇప్పటికే రెండు ప్యానెళ్లు తమ ఎన్నికల కార్యాచరణ, మేనిఫెస్టోలతో హడావుడి చేస్తుండగా నామినేషన్ల సమయానికి ఇంకెవరైనా రంగంలోకి దిగే అవకాశం ఉన్నట్టు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధిక సంఖ్యలో సభ్యులు ఉండటంతో ఈ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలకు సహజంగానే ఆసక్తి నెలకొంది.



ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సోకేస్‌లో పాల్గొన్న విద్యార్థులు

ట్రిపుల్ ఐటీలో ముగిసిన విజ్ఞాన ప్రదర్శన

రాయదుర్గం, మార్చి9(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ప్రారంభమైన ఆర్‌అండ్ సోకేస్ విజ్ఞాన ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 300నమూనాలను ఈ ఆర్‌అండ్ సోకేస్‌లో విద్యార్థులు ప్రదర్శించారు. రక్షణ రంగంలో శత్రువులను మట్టుబెట్టే రోబోలతో మొదలుకొని, వ్యవసాయ రంగంలో రైతుకు పంట భూసారాన్ని మొక్కల స్థితిగతులు, మొక్కలకు సోకిన చీడల పరిష్కారాల వరకు అనేక విభాగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా ఈ ప్రదర్శన సాగిం ది. యువ మేధావులు రూపొందించి ప్రదర్శించిన పలు డెమోలు భవిష్యత్ తరాలకు దేశం మరింత అభివృద్ధి చెందేలా ఉందని పలువురు సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు. రెండురోజుల ఈ విజ్ఞాన ప్రదర్శన ఆదివారంతో ముగిసింది. దూర ప్రాంతాల్లో వచ్చే భూకంపాలను గుర్తించడంతో పాటు, గ్రామీణ ప్రాంత రైతులకు వారి పంటల సాగు విధానాలపై యాప్‌లను ప్రదర్శించారు. భాష ట్రాన్స్‌లేషన్ కోసం ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు రూపొందించిన కొత్త టెక్నాలజీతో ధ్వని తరంగాలను గుర్తించి మరో భాషలో ఆ భావానికి సరిపడే భాషను ట్రాన్స్‌లేట్ చేసే 'ట్రాన్స్‌ఫర్ టు స్పీచ్‌టు స్పీచ్ మిషన్' ట్రాన్స్‌లేషన్ ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రదర్శనను వీక్షించేందుకు నగరంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు విచ్చేసి ప్రదర్శనను తిలకించారు.

నేటి నుంచి పుష్కర బ్రహ్మోత్సవాలు

ఖైల్‌కాలనీ, మార్చి9 (ఆంధ్రజ్యోతి): నిత్యపూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలతో దేదీప్యమానంగా విరాజిల్లుతున్న శ్రీ కంచికామాక్షి అమ్మవారి ఆలయం పుష్కర బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో గల శ్రీ కంచికామాక్షి అమ్మవారి అంతరాలయంలో సోమవారం నుంచి మూడురోజుల పాటు ఆలయ పుష్కర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.

ప్రతీరోజు నిత్యపూజలు, అభిషేకాలు, విశేషహోమాలు, అర్చనలతో పాటు సాయంత్రం కళాకారులచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు జరుగుతాయి. కంచికామాక్షి అమ్మవారి ఆలయం, విరాట్ విశ్వకర్మ దేవాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో పుష్కర బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సుగంధపుష్పాలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం అన్నసమారాధన, పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షిణాలు, పల్లకీసేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

అగ్గిపెట్టె లాంటి ఇళ్లు..

ఆకాశాన్నంటే అద్దెలు..!



అల్లాపూర్‌లోని పలు కాలనీలలో చిన్న చిన్న ప్లాట్లలోనే బహుళ అంతస్తుల భవనాలు

చిరుద్యోగుల పాలిట శాపం.. సగం జీతం రెంట్లకే

అల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఎక్కడెక్కడి నుంచో నగరానికి వలస వచ్చి హైటెక్ సిటీలోని ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ గార్డులూ, హౌజ్-కీపింగ్ జానిటర్లుగా వేలాది మంది చిరుద్యోగాలు చేస్తున్నారు. రహేజా మైండ్‌స్పేస్ పార్క్, ఫీనిక్స్ సెజ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి వేవ్‌రాక్ ఇలా ఐటీ కారిడార్ అని ప్రాంతాలలోనూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు విరివిగా వెలిశాయి. ఐటీ నిపుణుల ఉద్యోగాలతో పాటూ చిన్న చిన్న ఉద్యోగాలకు కూడా ఈ ఐటీ కారిడార్ నెలవు కావటంతో పరిసర ప్రాంతాలలో ఇళ్లకు డిమాండు అంతకంతకూ పెరిగింది. వృత్తి నైపుణ్యం (స్కిల్డ్ జాబ్స్) కలవారికి జీతాలు ఎక్కువ కాబట్టి ఇంటి అద్దెలు వారికి పెద్ద సమస్య కాదు. కానీ చిరుద్యోగులకు మాత్రం ఒక్క చిన్న గది అద్దెకు తీసుకోవాలన్నా రూ.4 వేల దాకా చెల్లించాల్సి వస్తుంది. కాస్త పెద్ద కుటుంబం అయి ఉండి, పిల్లలు పెద్దవారైతే ఎంత లేదన్నా సింగిల్ బెడ్‌రూం పోర్షన్ అద్దెకు తీసుకోక తప్పదు. అలాంటప్పుడు హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో రూ.10 వేల నుంచి రూ.14 వేల దాకా ఇంటి అద్దెలు చెల్లించాల్సి వస్తుంది.

పర్వత్ నగర్, తులసి నగర్, జనప్రియ నగర్, శ్రీ వివేకానంద నగర్‌లు మినీ టోక్యో నగరాన్ని తలపిస్తున్నాయి. హైటెక్ సిటీకి కూత వేటు దూరంలో ఉన్న అల్లాపూర్‌లోని పలు కాలనీలలో చిన్న చిన్న ప్లాట్లలోనే బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. ఇందుకు కారణం, పోర్షన్లుగా కట్టిన రూములకు నెల నెలా వచ్చే అద్దెలు. జనావాసం, జనసాంద్రత ఎక్కువై డ్రైనేజీ సమస్యలూ నీటి కొరత నిత్య కృత్యమే. సర్కారు ఎప్పటికప్పుడు డబుల్ బెడ్రూం ఇళ్లు ఏర్పాట్లు చేసినా అవి అందరి అవసరాలు తీర్చే స్థాయిలో లేకపోవటంతో కూడా సమస్య అలాగే ఉంది. పెద్ద దిగ్గజ కంపెనీలకు రాయితీల తాయిలాలిచ్చి కంపెనీల ఏర్పాటుకు దోహదం చేసినట్టుగానే, ఉపాధి కోసం ఇక్కడికి వచ్చే వారికి ఆవాస ప్రణాళిక కూడా చేస్తే బాగుంటుందని మేధావుల అభిప్రాయం. ఇందు కోసం కనీసం సింగిల్ రూం క్వార్టర్స్ లాంటివి ఏర్పాటు చేసి సబ్సిడీ అద్దెలతో ఎంతో మంది పేదలకు ఉపయోగకరంగా చేయొచ్చు.

సింగిల్ బెడ్‌రూంకే సగం జీతం



నేను ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నా. వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన వాళ్లం. కుటుంబం కాస్త పెద్దది కావటంతో మాకు డబుల్ బెడ్‌రూం అవసరం. కానీ ఇక్కడ సింగిల్ బెడ్‌రూం ఇంటికే సగం జీతం చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం వారు ఒక ప్రణాళిక రచించి క్వార్టర్స్ లాంటివి ఏర్పాటు చేస్తే మాలాంటి ఎంతో మంది చిరుద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది.

- వీరన్న, చిరుద్యోగి, హైటెక్ సిటీ

ప్రభుత్వం రాయితీలు ఇస్తే బాగుండు



ఇక్కడి అద్దెలు చాలా ఎక్కువ. సొంత ఊళ్లో ఇల్లున్నా మా పిల్లల చదువులకని ఇక్కడ ఉండాల్సి వస్తోంది. ఇలా ఇంతింత అద్దెలు కడుతూ జీవనం సాగించాలంటే భారంగా ఉంది. ప్రభుత్వం పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్టే మాకు కూడా రాయితీలలో అద్దె ఇళ్లు సమకూర్చితే బాగుంటుంది.

- జీవన్, కార్పెంటర్, పర్వత్ నగర్

క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలి



బహుమతులను అందజేస్తున్న లక్ష్మీనారాయణ

కుత్బుల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన కుత్బుల్లాపూర్‌కు చెందిన శ్రీసాయిరాం, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ స్పోర్ట్స్ కార్నివాల్‌కు ఆయన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు మూడువేల మంది విద్యార్థులతో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారిలో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షురాలు రాజేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక వాస్తవికతవైపే ఆధునిక తెలుగు సాహిత్యం పయనం : దార్ల

రాయదుర్గం,మార్చి9(ఆంధ్రజ్యోతి): అర్ధశతాబ్దపు ఆంధ్రకవిత్వం ప్రగతిశీల మార్గంలో నడిచిందని, 1910నుండి 1960వరకు మధ్యలో కొంతమంది కవు లు సంప్రదాయ పద్యకవిత్వాన్ని అనుసరించినా గురజాడ, కృష్ణశాస్త్రి, కాళోజీ, దాశరథి, శ్రీశ్రీ వంటి వారు సామాజిక వాస్తవికతను ప్రతిబింబించారని హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ తెలుగుశాఖ పూర్వ ఆచార్యులు దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అంతర్జాలం ద్వారా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి అరసం రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం, రచయితల రచనలపై చర్చించారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర సభ్యులు ఆనంద్, డాక్టర్ శివప్రసాద్, రచయితలు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

కంటి వైద్యశిబిరానికి స్పందన

రాయదుర్గం, మార్చి9 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం శ్రీకృష్ణయూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి మధురానగర్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గోపాల్‌గౌడ్ యాదగిరి, శశాంక్, గోపాల్, మూర్తిజ, సంగమేష్ దేవేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నిజాంపేట్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి రూ.5వేల నగదు, 5సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీలో పేకాట ఆడుతున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేశారు.

ప్రశాంతంగా ముగిసిన అంబేడ్కర్ వర్సిటీ ఎంబీఏ ఎంట్రన్స్ పరీక్ష

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) ఎంట్రన్స్ టెస్ట్ ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఘంటా చక్రపాణి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ఐ-సెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఎంబీఏ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చన్నారు. త్వరలోనే ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ.ఆనంద్ పవార్, పరీక్షల నియంత్రణ అధికారి డా.భోజు శ్రీనివాస్ పరిశీలించారు. వివరాల కోసం విశ్వవిద్యాలయ వెబ్‌సైట్లు www.braouonline.in లేదా www.braou.ac.in చూడాలన్నారు.

యువతి అదృశ్యం



లక్ష్మి

బోరబండ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్‌లో జరిగింది. ఎస్ఐ తుల్జారామ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర కాలనీకి చెందిన శ్రీనివాసులు కుమార్తె డి.లక్ష్మి(18) చదువు పూర్తి చేసుకుని ఇంట్లోనే ఉంటోంది. తల్లిదండ్రులు ఊరు వెళ్లిన సమయంలో శనివారం ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. లక్ష్మికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుండటంతో ఆమె కుటుంబ సభ్యులు బోరబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



నెక్సస్ మాల్‌లో క్రికెట్ మ్యాచ్ తిలకిస్తూ ఆనందిస్తున్న తల్లితో చిన్నారి

ఇండియా-న్యూజిలాండ్ మ్యాచ్ వీక్షిస్తూ యువతీ యువకుల సందడి

జర్నలిస్టులకు వైద్యం స్ఫూర్తిదాయకం

హైదర్‌నగర్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు ఆస్పత్రిలో విలేకరులకు, వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు, వారి కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి నిర్వాహకులు చేపట్టిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. క్యాంపులో జరుగుతున్న పరీక్షల గురించి ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు వివరించారు. ఈ సందర్భంగా వివిధ రక్త పరీక్షలు, కిడ్నీ, గుండె, లివర్, షుగర్, ఎముకల పరీక్షలతో పాటు డయాబెటిస్, నిరోపతి, ఫుట్‌హెల్త్ కేర్ పాడియటరీ, ఎముకల ప్రాధాన్యత, కళ్లు, డెంటల్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, జనసేన కూకట్‌పల్లి ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, నాయకులు మీరావు, ప్రశాంత్‌రెడ్డి, అపర్ణరావ్, రేఖిథెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్, టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్‌రెడ్డి కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జర్నలిస్టులు నవీన్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, నాగరాజు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.





రాందేవ్‌రావు ఆస్పత్రిలో జర్నలిస్టుల ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు

దుమ్ము.. ధూళి..

- పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం
- దోమల విజృంభణ రోగాలబారిన స్థానికులు

అధ్వానంగా బాలాజీనగర్

చెత్తకుప్పలు



బాలాజీనగర్ పార్కు వెనుక రోడ్డు..



విజయదుర్గా టిఫిన్ సెంటర్ లేన్ రోడ్డు దుస్థితి



బాలాజీనగర్ కమ్యూనిటీహాల్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రోడ్డుపై పేరుకుపోయిన దుమ్ము

హైదర్‌నగర్, మార్చి9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్‌లో వీధులన్నీ అపరిశుభ్రంగా మారాయి. ఏ రోడ్డు చూసినా దుమ్ము పేరుకుపోయి కనిపిస్తున్నాయి. రోడ్ల పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. కొద్దికాలంగా కాలనీలో పారిశుధ్యం పడకేసిందని కాలనీవాసులు చెబుతున్నారు. ఫలితంగా రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. వేసవి నేపథ్యంలో కాలనీలో బోర్ల తవ్వకాలు పెరిగాయి. బోర్లు తవ్విన అనంతరం రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. తగిన చర్యలు తీసుకోని కారణంగా దుమ్ము, ధూళి పెరుగుతోంది. బాల్కనీలోని వాహనాలే కాకుండా, ఇళ్లలోని సామాన్లు కూడా దుమ్ముపడుతున్నాయని ఎంఐజీలో నివాసం ఉండే కె. గౌరీ శంకర్ గణేశ్ వెల్లడించారు. దగ్గు వంటి సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.

పెరుగుతున్న చెత్తకుప్పలు

ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తకపోవడం వల్ల రోడ్లపక్కన కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. దీని వల్ల దోమలు విజృంభించి స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా పోవడంతో పాటు అనారోగ్యాల పాలవుతున్నామని వాపోతున్నారు. 'ఇంతకుముందు రోడ్లను శుభ్రంగానే ఊడ్చేవారు. సిబ్బంది మార్పులు, చేర్పుల అనంతరం కొద్దికాలంగా కాలనీలో పారిశుధ్యపనుల నిర్వహణలో చిత్తశుద్ధి కనిపించడం లేదు. సిబ్బందిని అడిగితే ఈ ఆకులను, చెత్తను ఊడ్చడం మా వల్ల కాదు' అంటూ సమాధానం చెబుతున్నారని బాలాజీనగర్ వాసి సత్యనారాయణ తెలిపారు.



ఎంఐజీ-57 ఎదురుగా రోజుల తరబడి పేరుకుపోయి ఉన్న కొబ్బరిబొండాలు, చెత్తాచెదారం



మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

మాదాపూర్, మార్చి9(ఆంధ్రజ్యోతి) వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఒడిసి, భరతనాట్య ప్రదర్శనల్లో భాగంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన ఒడిసి గురువు మనసి పాండ్య రఘునందన్ తన శిష్యబృందం సహితంతో కలిసి పంచ దేవి కృతి, పల్లవి, బాటు, దుర్గం, మోక్షం అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం వైదేహి సుభాష్ శిష్యబృందం భరతనాట్య ప్రదర్శనలో భాగంగా సకల గణాధిప, పుష్పాంజలి, నటేశకుతలం, పిబరే రామరసం, తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

సామాజిక వాస్తవికతవైపే
ఆధునిక తెలుగు సాహిత్యం పయనం : దార్ల

రాయదుర్గం,మార్చి9(ఆంధ్రజ్యోతి): అర్ధశతాబ్దపు ఆంధ్రకవిత్వం ప్రగతిశీల మార్గంలో నడిచిందని, 1910నుండి 1960వరకు మధ్యలో కొంతమంది కవులు సంప్రదాయ పద్యకవిత్వాన్ని అనుసరించినా గురజాడ, కృష్ణశాస్త్రి, కాళోజీ, దాశరథి, శ్రీశ్రీ వంటి వారు సామాజిక వాస్తవికతను ప్రతిబింబించారని హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ తెలుగుశాఖ పూర్వ ఆచార్యులు దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అంతర్జాలం ద్వారా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి అరసం రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం, రచయితల రచనలపై చర్చించారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర సభ్యులు ఆనంద్, డాక్టర్ శివప్రసాద్, రచయితలు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నిజాంపేట్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి రూ.5వేల నగదు, 5సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీలో పేకాట ఆడుతున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు

గాజులరామారం, మార్చి 9(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని సూరారం సీఐ భరత్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటివి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నిరంతరం పలు ప్రదేశాల్లో పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఇప్పటికే పలువురిని గుర్తించి వారిపై కేసులను నమోదు చేశామని సీఐ తెలిపారు.



శానిటేషన్ మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న యువకులు

శానిటేషన్ సిబ్బందికి చీరల పంపిణీ

చందానగర్, మార్చి9 (ఆంధ్రజ్యోతి): శానిటేషన్ మహిళా కార్మికులు చేస్తున్న సేవలను వెలకట్టలేమని శానిటేషన్ ఎస్ఎఆర్‌పీ తిప్పర్తి మహేష్ అన్నారు. హఫీజ్‌పేట్ యువకుల సౌజన్యంతో తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా కార్మికులకు ఆదివారం చీరల పంపిణీ కార్యక్రమం హఫీజ్‌పేట్ వార్డు కార్యాలయంలో నిర్వహించారు. సుమారుగా 50 మంది మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. కార్మికులు లేనిదే జీహెచ్‌ఎంసీ లేదని, వారు విధులు నిర్వహించని పక్షంలో మురికికూపంగా మారుతుందని అన్నారు.



అపరిశుభ్రంగా మారిన నల్లగండ్ల పెద్దచెరువు నీటికొలను

నిమజ్జనాల నీటికొలనును పట్టించుకోరా?

గచ్చిబౌలి, మార్చి9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ గచ్చిబౌలి డివిజన్‌లోని నల్లగండ్ల పెద్దచెరువు పక్కన నిర్మించిన వినాయక నిమజ్జనాల కొలన్లు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. హిందువులు పర్వదినాల సందర్భంగా ఏర్పాటు చేసుకునే ప్రతిమలను ఈ నీటికొలనులో నిమజ్జనాలు చేస్తుంటారు. అయితేవాటిని క్రమం తప్పకుండా ఈ ప్రాంత జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బంది తొలగిస్తూ శుభ్రపరుస్తూ ఉండాలి. కొన్నినెలల క్రితం వేసిన విగ్రహాలను ఇప్పటి వరకు తొలగించక పోవడంతో దుర్గంధభరితంగామారింది. నల్లగండ్ల పెద్దచెరువును అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని చెబుతున్నారు.. కానీ కనీసం నీటికొలను కూడా శుభ్రం చేయించలేకపోతున్నారు. అధికారులు స్పందించి నీటికొలను శుభ్రం చేయాలని కోరుతున్నారు.



ప్రసంగిస్తున్న మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్

సమాజంలో శాంతిస్థాపన కోసం కృషిచేయాలి

భెల్‌కాలనీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సమాజంలో శాంతి స్థాపన కోసం బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని భారతీనగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ జి.మోహన్‌గౌడ్ అన్నారు. భెల్ ఎంఐజీకాలనీ ఫేస్1 ప్రధాన సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కేంద్రానికి ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని కోరారు.

దోమల నివారణ చర్యలు చేపట్టాలి

గచ్చిబౌలి, మార్చి9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో జీహెచ్ఎంసీ అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టక పోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని ఆదర్శ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామస్వామియాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో చెరువులు, కుంటలు మురికికూపాలుగా మారి దోమలు, ఈగలకు ఆవాసాలయ్యాయి. గుర్రపుడెక్కతో పూర్తిగా నిండి కుళ్లి కంపుకొడుతున్నాయని అన్నారు. దీనిపై అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు.

గుర్నాథం చెరువుకు మహర్దశ

- సీఎస్ఆర్ నిధులతో మురుగు, వ్యర్థాల నుంచి విముక్తి
- సుందరీకరణతో శుద్ధనీటితో కళకళలాడనున్న చెరువు



గుర్నాథం చెరువులో జరుగుతున్న పనులు

మియాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ జేపీఎన్‌నగర్‌కు సమీపంలో ఉన్న గుర్నాథం చెరువుకు మహర్దశ లభించనుంది. గతంలో ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయలు కేటాయించి చెరువులో ఉన్న గుర్రపుడెక్కను తొలగించడంతో పాటు చెరువుచుట్టూ ఫెన్సింగ్ వేసి కూర్చోవడానికి అందమైన బల్లలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ సైతం ఏర్పాటు చేశారు. అయితే కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా నెక్సెస్ సెలక్ట్ మాల్స్ మలిగావాడ్ ఫౌండేషన్ సహకారంతో చెరువును మరింత ఆధునీకరించి దానికి పెద్దమొత్తంలో నిధులు కేటాయించి చెరువు సుందరీకరణ పనులు చేపట్టారు. దీంతో అనేక వ్యర్థాలు, చెత్తాచెదారంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి కొట్టుకువచ్చిన మట్టితో ఈ చెరువు పూడుకపోయింది. ఇప్పుడు మట్టిని తొలగించడంతో పాటు చెరువుకట్టను పటిష్ట పరిచేందుకు నలువైపులా చెరువుకట్టను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్‌ను మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతున్నారు. లోపల మట్టిని చెరువుకట్టపై ఎత్తుగా పోసి రాబోయే వర్షాకాలంలో నీటి నిల్వలు సమృద్ధిగా ఉండేలా పూర్తిచేస్తున్నారు. దాదాపు 19ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు చుట్టూ పాతమియాపూర్ గ్రామంతో పాటు జేపీఎన్‌నగర్, ప్రగతి ఎన్‌క్లేవ్, సుభాష్ చంద్రబోస్‌నగర్, అరబిందోకాలనీ, వందలాది గేటెడ్ కమ్యూనిటీలతో పాటు కాలనీలు ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ చెరువుకు నాయనమ్మ, అమ్మమ్మకుంట నుంచి వచ్చే చెరువునీళ్లతో పాటు మియాపూర్ లక్ష్మీనగర్, న్యూకాలనీ, వడ్డెర బస్తీ, సర్వే నెంబర్ 28లోని పల్లపు ప్రాంతాల నుంచి వచ్చే మురుగ ునీరు ఈ చెరువులో కలిసేది. ప్రస్తుతం మురుగు కలవకుండా ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీంతో చెరువుకు విముక్తి లభించింది. చెరువుపక్కనే పురాతన కాలంనాటి దేవాలయాలు, గణేష్ నిమజ్జనాల కొలన్ ఇప్పటికే ఏర్పాటై ఉన్నాయి. అయితే ఈ చెరువు చుట్టూ అందమైన గ్రీనరీతో పాటు పూలమొక్కలు, చెరువుచుట్టూ పార్కులాగా ఆహ్లాదకమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడం వల్ల చుట్టుపక్క కాలనీల వాసులు చెత్తాచెదారం తీసుకువచ్చి ఇక్కడ వేసేవారు. ఇప్పుడు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో చెరువులోకి వ్యర్థాలు, చెత్త రాకుండా చర్యలు తీసుకున్నారు. పనులు పూర్తయితే వర్షాకాలం లోపు చెరువును సుందరీకరణగా మారుస్తామని ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం



గుర్నాథం చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. గుర్నాథం చెరువుకు కోట్లు వెచ్చించి చెరువులో వ్యర్థాలు తొలగించడంతో పాటు, కట్టబలోపేతం, వాకింగ్ ట్రాక్, ఆహ్లాదకరమైన పచ్చదనంతో పాటు చెరువు చుట్టూ పార్కులా ఆహ్లాదకర వాతావరణంలో స్థానికులు గడిపేలా చూస్తాం. మియాపూర్ పటేల్‌చెరువు నాయనమ్మకుంట, అమ్మమ్మకుంటకు త్వరలోనే మోక్షం లభించనుంది.

-ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ కార్పొరేటర్

సంతోషంగా ఉంది



ఏళ్ల తరబడి దుర్గంధ భరితంగా మురుగునీరు, గుర్రపు డెక్కతో ఉన్న గుర్నాథం చెరువు ఆహ్లాదకరంగా మారనుండడంతో సంతోషం కలుగుతుంది. ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు.

- బ్రహ్మనాయుడు, మియాపూర్

భెల్ రక్షణలో కీలకంగా సీఐఎస్ఎఫ్

అత్యాధునిక ఆయుధాలతో నిత్యం పహారా ●పరిశ్రమలు.. విమానాశ్రయాలు, మహారత్న సంస్థల్లో నిఘా ●నేడు సీఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం



అగ్ని ప్రమాదంపై అవగాహన, ఆయుధాలను ప్రదర్శిస్తున్న జవాన్లు (ఫైల్)

భెల్‌కాలనీ, మార్చి9(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ శాఖలో అత్యంత కీలక పాత్ర వహిస్తున్న సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) నేడు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమల్లో తమ ఉనికిని చాటుతోంది. 1969 మార్చి10న 2800 మంది సిబ్బందితో స్థాపించిన సంస్థ నేడు దేశవ్యాప్తంగా గల అన్ని కీలక ప్రభుత్వ, అంతర్జాతీయ సంస్థలను తమ ఆధీనంలో ఉంచుకుని వాటి రక్షణకోసం నిరంతరం శ్రమిస్తోంది. దేశ పార్లమెంట్, అంతర్జాతీయ విమానాశ్రయాలు, డిఫెన్స్ పరిశ్రమలతో పాటు దేశ నవరత్న, మహారత్న పరిశ్రమల్లో విధులను నిర్వహిస్తూ వాటికి రక్షణ కవచంగా మారింది. ముఖ్యంగా దేశ మహారత్న సంస్థగా ఎదిగిన భారతభారీ విద్యుత్ పరికరాల సంస్థ (భెల్) పరిశ్రమను తమ ఆధీనంలో ఉంచుకుని పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తోంది. అత్యాధునిక ఆయుధాలతో బీహెచ్ఈఎల్ పరిశ్రమలో డేగ కన్నుతో నిత్యం పహారాకాచే సిబ్బంది విధులే పరిశ్రమ భద్రతకు పునాదిగా మారింది. సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తూ వారికి మరిన్ని మెలకువలను నేర్పిస్తూ తీర్చిదిద్దుతోంది. ముఖ్యంగా నిమిషం సమయంలోనే ఆయుధాలను విడిచేసి తిరిగి వాటిని యథాస్థితిలో అమర్చడం, కళ్లకు గుడ్డను కట్టుకుని శత్రువులను టార్గెట్ చేయడం వంటి ప్రత్యేకమైన శిక్షణలు పొందుతున్న సిబ్బంది తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. తీవ్రవాదులను మట్టు పెట్టడంతో సీఐఎస్ఎఫ్‌కు సాటిలేరని నిరూపించుకుంటోంది.



ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో సోకేస్‌లో పాల్గొన్న విద్యార్థులు

ట్రిపుల్ ఐటీలో ముగిసిన విజ్ఞాన ప్రదర్శన

రాయదుర్గం, మార్చి9(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ప్రారంభమైన ఆర్‌అండ్ సోకేస్ విజ్ఞాన ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 300నమూనాలను ఈ ఆర్‌అండ్ సోకేస్‌లో విద్యార్థులు ప్రదర్శించారు. రక్షణ రంగంలో శత్రువులను మట్టుబెట్టే రోబోలతో మొదలుకొని, వ్యవసాయ రంగంలో రైతుకు పంట భూసారాన్ని మొక్కల స్థితిగతులు, మొక్కలకు సోకిన చీడల పరిష్కారాల వరకు అనేక విభాగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా ఈ ప్రదర్శన సాగింది. యువ మేధావులు రూపొందించి ప్రదర్శించిన పలు డెమోలు భవిష్యత్ తరాలకు దేశం మరింత అభివృద్ధి చెందేలా ఉందని పలువురు సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు. రెండురోజుల ఈ విజ్ఞాన ప్రదర్శన ఆదివారంతో ముగిసింది. దూర ప్రాంతాల్లో వచ్చే భూకంపాలను గుర్తించడంతో పాటు, గ్రామీణ ప్రాంత రైతులకు వారి పంటల సాగు విధానాలపై యాప్‌లను ప్రదర్శించారు. భాష ట్రాన్స్‌లేషన్ కోసం ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు రూపొందించిన కొత్త టెక్నాలజీతో ధ్వని తరంగాలను గుర్తించి మరో భాషలో ఆ భావానికి సరిపడే భాషను ట్రాన్స్‌లెట్ చేసే 'ట్రాన్స్‌ఫర్ టు స్పీచ్‌టు స్పీచ్ మిషన్' ట్రాన్స్‌లేషన్ ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రదర్శనను వీక్షించేందుకు నగరంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు విచ్చేసి ప్రదర్శనను తిలకించారు.



శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

కంటి వైద్యశిబిరానికి స్పందన

రాయదుర్గం, మార్చి9 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం శ్రీకృష్ణయూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి మధురానగర్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గోపాల్‌గౌడ్ యాదగిరి, శశాంక్, గోపాల్, మూర్తిజ, సంగమేష్ దేవేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.



సన్మానం అందుకున్న మహిళలతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, మిషెల్ డొమినిక

మహిళలను గౌరవించాలి: ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, మార్చి9(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఫేస్-2లోని ఎంఎల్ఎన్ గార్డెన్స్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ పారిశుధ్య మహిళలను, డాక్టర్లు, ఉపాధ్యాయులు, పొదుపు సంఘాల మహిళలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తల్లిగా.. చెల్లిగా.. భార్యగా తోడుంటూ బాగోగులు చూస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివందనాలన్నారు. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జెరిపెటి జైపాల్, వియాట్రీస్ భారత సీఎస్ఆర్, పరిపాలన సేవల అధిపతి మిషెల్ డొమినిక, నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో నేటి నుంచి పుష్కర బ్రహ్మోత్సవాలు



గర్భాలయంలో అమ్మవారి దర్శనం

భెల్‌కాలనీ, మార్చి9 (ఆంధ్రజ్యోతి): నిత్యపూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలతో దేదీప్యమానంగా విరాజిల్లుతున్న శ్రీ కంచికామాక్షి అమ్మవారి ఆలయం పుష్కర బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో గల శ్రీ కంచికామాక్షి అమ్మవారి అంతరాలయంలో సోమవారం నుంచి మూడురోజుల పాటు ఆలయ పుష్కర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతీరోజు నిత్యపూజలు, అభిషేకాలు, విశేషహోమాలు, అర్చనలతో పాటు సాయంత్రం కళాకారులచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు జరుగుతాయి.

కంచికామాక్షి అమ్మవారి ఆలయం, విరాట్ విశ్వకర్మ దేవాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో పుష్కర బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సుగంధ పుష్పాలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం అన్నసమారాధన, పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షణాలు, పల్లకీసేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

కన్నుల పండువగా సీతారామ కల్యాణం



సీతారామచంద్రస్వామి తిరు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భెల్‌కాలనీ, మార్చి9 (ఆంధ్రజ్యోతి) : మంగళవాయిద్యాలు.. మేళతాళాలు.. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారామ చంద్రస్వామి దివ్యకల్యాణం కన్నుల పండువగా సాగింది. ఎంఐజీకాలనీలో గల శ్రీరామాలయంలో ఆదివారం స్వామివారి తిరునక్షత్రం సందర్భంగా గర్భాలయంలో నిత్యపూజలతో పాటు విశేష అర్చనలు జరిగాయి. దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణ చార్యుల పర్యవేక్షణలో మహోత్సవం జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

చందానగర్, మార్చి9(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి అన్నారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కారించుకోవాలని సూచించారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి: బీసీ ఐక్యవేదిక

గచ్చిబౌలి, మార్చి9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అర్హులకు డబుల్‌బెడ్‌రూం, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని బీసీ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు నర్సింగ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. గతప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తామని ఆశచూపి ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో రాంచదర్‌యాదవ్, సాయన్న ముదిరాజ్, శ్రీనివాస్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



శివలింగారెడ్డికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు బండి రమేష్

మాజీ కౌన్సిలర్‌కు నివాళి

ఫతేనగర్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ సర్కిల్ పరిధి భరత్‌నగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ శివలింగారెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. భరత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

డీలర్ల నిర్లక్ష్యం..
అందని రేషన్



- సమయపాలన పాటించని దుకాణాలు
- ఇబ్బందుల్లో ప్రజలు
- చోద్యం చూస్తున్న పౌరసరఫరాల శాఖ

కుత్బుల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): డొక్కాడితే కాని డొక్కాడని నిరుపేదలకు మూడు పూటల బుక్కెడు అన్నంతో పాటు నిత్యవసరాలను రాయితీపై అందించడానికి ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తూ, పేదలకు అండగా నిలుస్తున్నాయి. వీటి ద్వారా బియ్యం, గోధుమలు, చెక్కర, తదితర సరుకులను అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ప్రభుత్వం ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, రేషన్ దుకాణాలను నిర్వహించే డీలర్ల నిర్లక్ష్యం కారణంగా ఎంతోమందికి సమయానికి రేషన్ అందడం లేదని తెలుస్తోంది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి పద్మానగర్ ఫేజ్-1లోని 212 నంబరు దుకాణాన్ని నెలలో వారం రోజులు కూడా తెరవడంలేదని పలువురు వాపోతున్నారు. అదేవిధంగా మాణిక్యనగర్‌లోని 217 నంబరు దుకాణం కూడా సమయపాలన పాటించడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. దీంతో ప్రైవేట్ దుకాణాల్లో బియ్యం, ఉప్పు, పప్పులను కొనుగోలు చేయడం తప్పడంలేదన్నది సమాచారం. కిలో బియ్యం కొనుగోలు చేయాలంటే ప్రస్తుతం రూ.60లకు పైగా వెచ్చించాల్సి వస్తుందని, కూలి పని చేయగా వచ్చే రూ.500లతో నలుగురికి పైగా ఉండే ఇంటిలో రెండు కిలోల బియ్యానికి రూ.120ల వరకు వెచ్చించాల్సి వస్తోంది. మిగతా డబ్బులతో ఇంటి అద్దె, పిల్లల చదువులు, వైద్యం, రవాణా ఖర్చులకే సరిపోతున్నాయనే ఆందోళనతో పేదలు కొట్టుమిట్టాడుతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించి సమయానికి రేషన్ దుకాణాలు తెరుచుకునేలా చర్యలు తీసుకోవాలని నిరుపేదలు కోరుతున్నారు.



మాణిక్యనగర్‌లో తెరుచుకోని దుకాణం

ఫోన్‌లో స్పందించని అధికారి

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఫోన్ నంబర్లను కూడా అందజేసింది. కానీ అధికారులు మాత్రం ఫోన్‌లో స్పందించడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయంపై పౌరసరఫరాల శాఖ అధికారి కల్యాణ్‌ను వివరణ కోరేందుకు ఆంధ్రజ్యోతి ప్రయత్నించగా లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- వందశాతం ఆస్తిపన్ను వసూలు చేసేలా ప్రణాళికలు
- ఇంటి పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు



కొంపల్లి మున్సిపల్ కార్యాలయం

పేట్‌బషీరాబాద్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సంవత్సరం ముగియనున్న తరుణంలో కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. 2024-25 సంవత్సరానికిగాను ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యం రూ.14 కోట్ల 80లక్షలుగా నిర్ణయించారు. పురపాలక సంఘంలో కమర్షియల్, రెసిడెన్షియల్ కలిపి మొత్తం 16వేల 745 ఇళ్లు ఉన్నాయి.

ఇప్పటికే రూ.7కోట్ల 45లక్షల 67వేల రూపాయలను వసూలు చేశారు. ఇంకా రూ.7కోట్ల 31 లక్షల 96వేల రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం 50.56శాతం పన్ను వసూలు అయిందని తెలిపారు. ఈ నెల 31వరకే వంద శాతం ఆస్తిపన్ను వసూవులు చేసి లక్ష్యాన్ని చేరుకొనేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, 21 మంది సభ్యులతో 7 టీమ్‌లు తయారు చేసి 18 వార్డుల్లో వసూలు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. నివాస గృహాలతో పాటు ట్రేడ్ లైసెన్సుల వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారులు తెలిపారు.

ఇంటి పన్నులు సక్రమంగా చెల్లించని యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. నోటీసులు అందుకున్నప్పటికీ కొంతమంది పన్నులు చెల్లించకపోవడంతో 12వ వార్డు పరిధి గార్డెన్ సొసైటీలోని ఓ యజమానికి సంబంధించిన టెలివిజన్ జప్తు చేసేందుకు అధికారులు ప్రయత్నించగా వెంటనే అతడు చెక్‌ను అందజేశారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని, లేని పక్షంలో ఆస్తులను జప్తు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

చెల్లించకుంటే కఠిన చర్యలు



మున్సిపల్‌లో మొండి బకాయిలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. రెండేళ్లకు పైబడి బకాయిలను చెల్లించని యజమానులకు నోటీసులు అందజేశామన్నారు. నోటీసులు అందిన వెంటనే ఇంటి పన్నులు చెల్లించని యెడల ఆస్తులను మున్సిపల్ యాక్ట్ ప్రకారం జప్తు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సు తీసుకోని వారు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు.

– కృష్ణారెడ్డి, కొంపల్లి, కమిషనర్



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రోడ్డు పనులను పూర్తి చేయాలి

నిజాంపేట్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు వీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం బౌరంపేట గ్రామంలో మున్సిపల్ అధికారులు బస్టాండ్ నుంచి బొడ్రాయి వరకు సీసీ రోడ్డు పనులు, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు పైప్‌లైన్ కోసం రోడ్డును తవ్వి నెలలు గడుస్తున్నా పనులు పూర్తిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల రామచంద్రారెడ్డి, సత్తిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శంకర్ రెడ్డి, కృష్ణాశంకర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు



సీఐ భరత్ కుమార్

గాజులరామారం, మార్చి 9(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని సూరారం సీఐ భరత్ కుమార్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటివి ఎవరైనా చేస్తే సమాచారం పోలీసులకు అందించాలన్నారు. నిరంతరం పలు ప్రదేశాల్లో పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఇప్పటికే పలువురిని గుర్తించి వారిపై కేసులను నమోదు చేశామన్నారు. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గస్తీని పెంచి, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సమస్యలపై భరత సింహారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కాలనీ వాసులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

పేట్‌బషీరాబాద్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని గోదారి హోమ్స్ ఎస్‌సీఎల్ పైప్‌లైన్ రోడ్డు బ్యాంక్ కాలనీల్లో ప్రజా సమస్యలపై బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డి స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. బ్యాంక్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో పార్కు స్థలానికి చుట్టూ ప్రహరీ నిర్మించాలని ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల నాయకులు మహేష్, జగన్, సతీష్, కోటేశ్వరరావు, సుధాకర్‌గౌడ్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నిజాంపేట్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి రూ.5వేల నగదు, 5సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీలో పేకాట ఆడుతున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



కవాడిగూడ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని 55 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మృతదేహాన్ని దోమలగూడ పోలీసులు ఆదివారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. దోమలగూడ ఎస్ఐ నిరంజన్ తెలిపిన వివరాల ప్రకారం... 55 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి ట్యాంక్‌బండ్‌పై ఉన్న విద్యుత్ పోల్ నంబర్ 73-75 మధ్య చనిపోయి ఉన్నాడని దోమలగూడ పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడు నాలుగు ఐదు రోజులుగా ట్యాంక్‌బండ్‌పైనే సంచరిస్తున్నాడని తెలిపారు. శనివారం రాత్రి పడుకొని నిద్రలోనే చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అతని ఆచూకీ తెలిసిన వారు దోమలగూడ పోలీసులకు గాని తేదా ఫోన్ నంబర్ 9441309339లో సమాచారం అందించాలని కోరారు.

యువతి అదృశ్యం



లక్ష్మి

బోరబండ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్‌లో జరిగింది. ఎస్ఐ తుల్జారామ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర కాలనీకి చెందిన శ్రీనివాసులు కుమార్తె డి.లక్ష్మి(18) చదువు పూర్తి చేసుకుని ఇంట్లోనే ఉంటోంది. తల్లిదండ్రులు ఊరు వెళ్లిన సమయంలో శనివారం ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. లక్ష్మికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుండటంతో ఆమె కుటుంబ సభ్యులు బోరబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలి



బహుమతులను అందజేస్తున్న మాజీ ఐపీఎస్ వీవీ లక్ష్మీనారాయణ



నృత్యాలతో ఆకట్టుకుంటున్న విద్యార్థులు

- మాజీ ఐపీఎస్ వీవీ లక్ష్మీనారాయణ

కుత్బుల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన కుత్బుల్లాపూర్‌కు చెందిన శ్రీసాయిరాం, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ స్పోర్ట్స్ కార్నివాల్‌కు ఆయన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు మూడువేల మంది విద్యార్థులతో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారిలో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షురాలు రాజేశ్వరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారులో చెలరేగిన మంటలు

- ప్రమాదం నుంచి బయటపడిన నలుగురు వ్యక్తులు



మంటల్లో దగ్ధమైన కారు

పంజాగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కారులో ఉన్న వారు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన గణేష్ ఈ నెల 8న రాత్రి భీమవరంలో ముగ్గురు ప్రయాణికులను మారుతి షిఫ్ట్ డిజైర్ కారులో ఎక్కించుకుని కూకట్‌పల్లికి బయలుదేరాడు. ఆదివారం తెల్లవారుజామున పంజాగుట్ట ప్రధాన రహదారిలోని ఎర్రమంజిల్ విద్యాసాగర్ రావు భవనం వద్దకు రాగానే కారు ఇంజన్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో కారును నడుపుతున్న గణేష్ అప్రమత్తమై కారులో ఉన్న వారిని కిందికి దించి తాను కూడా దిగాడు. వారు దిగిన కొద్ది సేపటికే మంటలు కారు మొత్తం వ్యాపించి పూర్తిగా కాలిపోయింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. దూర ప్రాంతం నుంచి రావడంతో కారు ఇంజన్ వేడెక్కి మంటలు చెలరేగి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. గణేష్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాల్లో ప్రజావాణిని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో ప్రజావాణిని నిర్వహిస్తున్నట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. సమస్యలున్న ప్రజలు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, సమస్యలను తీవ్రతను బట్టి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన అంబేడ్కర్ వర్సిటీ ఎంబీఏ ఎంట్రన్స్ పరీక్ష

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) ఎంట్రన్స్ టెస్ట్ ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఘంటా చక్రపాణి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ఐ-సెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఎంబీఏ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చన్నారు. త్వరలోనే ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ.ఆనంద్ పవార్, పరీక్షల నియంత్రణ అధికారి డా.భోజు శ్రీనివాస్ పరిశీలించారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ వెబ్‌సైట్లు www.braouonline.in లేదా www.braou.ac.in చూడాలని సూచించారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

- లక్షల రూపాయలతో నూతన లైన్ల ఏర్పాటు



నూతన ఫీడర్‌ను ప్రారంభిస్తున్న విద్యుత్ అధికారులు (ఫైల్)

గాజులరామారం, మార్చి 9(ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్ వాసులకు నిరంతరం విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ అధికారులు లక్షల రూపాయల నిధులు వెచ్చించి కృషి చేస్తున్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాను ఇచ్చేందుకు పక్కనే పలు సబ్‌స్టేషన్లలోని ఫీడర్ల నుంచి కెపాసిటీ లెవెల్‌ను పెంచి నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నారు. మహదేవపురంలోని పలు బస్తీల్లో ఇప్పటికే రూ.60 లక్షలతో 11కేవీ ఫీడర్లను 5 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలుపుతున్నారు. 100 కెపాసిటీ నుంచి 160 వరకు, 160 నుంచి 315 కెపాసిటీ వరకు పెంచుతూ 5 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. అలాగే ఇంటర్ లింక్‌లైన్ ఏర్పాటు చేసి ఒక ఫీడర్‌లో విద్యుత్ బ్రేక్‌డౌన్ అయితే మరో ఫీడర్ నుంచి సరఫరా అయ్యేందుకు నూతన లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. శంషీగూడ, బౌరంపేట సబ్‌స్టేషన్ల నుంచి లక్షల రూపాయల ఖర్చుతో విద్యుత్ లైన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రూ.40 లక్షలతో మెట్టుకానిగూడలోని పలు ప్రాంతాల్లో నూతన లైన్లను ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ అందేందుకు కృషి చేస్తున్నారు. దేవేందర్‌నగర్‌లోని పలు ప్రాంతాలకు రూ.50 లక్షలతో నూతన ఫీడర్లను ఏర్పాటు చేసి బౌరంపేట సబ్ స్టేషన్ నుంచి కొత్త లైన్‌లను తీసుకుని కైసర్‌నగర్ డబుల్ బెడ్రూం, రావినారాయణరెడ్డినగర్, దేవేందర్‌నగర్ తదితర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ అందిస్తామని అధికారులు తెలిపారు.

నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

గాజులరామారం సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందజేసేందుకు కృషి చేస్తున్నాం. సమస్యలు ఏమైనా ఉంటే 1912, 9490153560, 9490156564, 9440816248 నంబర్లకు ఫోన్ చేసి తెలిపితే పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

– చైతన్యభార్గవ్, ఏఈ

సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

జీడిమెట్ల, మార్చి 9(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని స్థానిక శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ.వివేకానంద్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌సూరారం కాలనీ తెలుగుతల్లినగర్‌లో కొండిన్య మహాముని గౌడసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐలయ్యగౌడ్, మన్నేరాజు, సురేష్‌రెడ్డి, అంజన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తారాసింగ్, గుబ్బల లక్ష్మణ్ పాల్గొన్నారు.

తోపుడు బండి కాదు.. మోటారు బండి



ఇంటింటికి తిరుగుతూ చెరుకురసం విక్రయిస్తున్న యువకుడు

షాపూర్‌నగర్, మార్చి9 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు మండుతున్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు పాట్లు పడుతున్నారు. చల్లని శీతల పానీయాలతో సేదతీర్చుకొంటున్నారు. కొందరైతే దాహార్తిని తీర్చే క్రమంలో వివిధ రకాల శీతల పానీయాలను విక్రయిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు. కూడళ్ళలో, రహదారుల పక్కన చెరుకు రసం విక్రయాలు సహజం. అయితే ఓ యువకుడు వినూత్నంగా చెరుకురసం బండితో పలు కాలనీలు, బస్తీలు తిరుగుతూ చెరుకు రసం విక్రయిస్తున్నాడు. నాలుగు చక్రాల మోటారు బండిపై చెరుకు రసం విక్రయిస్తూ జీవనం సాగిస్తూ, పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.



చెరుకుపల్లికాలనీ రోడ్డులో తవ్వి వదిలేసిన మ్యాన్‌హోల్స్

మరమ్మతులు చేయించాలి

కుత్బుల్లాపూర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీ నుంచి అంబేడ్కర్‌నగర్ వెళ్లే రోడ్డులో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నుంచి నిత్యం మురుగునీరు లీకవుతుంది. స్థానికుల ఫిర్యాదుతో సంబంధిత అధికారులు ఇటీవల చెరుకుపల్లి కాలనీ పోచమ్మ దేవాలయం సమీపంలో మ్యాన్‌హోల్స్ తవ్వి, మరమ్మతులు చేయకుండా వదిలేశారు. దీంతో వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

సమయపాలన లేని ఉచిత బస్సు



ఫుట్‌పాత్‌పై వేలాడుతూ ప్రయాణిస్తున్న విద్యార్థులు

పేట్‌బషీరాబాద్, మార్చి9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. కానీ ప్రయాణానికి అనుగుణంగా బస్సులను కల్పించకపోవడం, సమయపాలన లేకపోవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షించాల్సి వస్తోంది. వస్తే ఒకేసారి, పోతే ఒకేసారి అన్నట్లు ఇక్కడ తీరు ఉంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సులు నడపాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. బస్సుల్లో సీట్లు లభించక మహిళలు ఫుట్‌పాత్‌లపై వేలాడుతూ వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది.

వేడి లేకుండా చల్లగా



మండుతున్న ఎండల నుంచి తట్టుకొనేందుకు ప్రజలు పలురకాల పాట్లు పడుతున్నారు. ఆటోవాలాలు అయితే ప్రయాణికులను ఎండ నుంచి కాపాడేందుకు ఆటోల పైకప్పుపై పీచుతో తయారు చేసిన రూఫ్‌లు ఏర్పాటుచేస్తున్నారు. దీంతో ఎక్కువ వేడి లేకుండా చల్లగా ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు.

– పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి):

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు



హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీలోని కమాన్ నుంచి వచ్చే రహదారిలో మ్యాన్‌హోల్ కుంగిపోయింది. దీంతో వాహనదారులు, పాదాచారులు గమనించకపోవడంతో దీంట్లో పడిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

– పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి):

విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయాలి



గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ రోడ్డు నంబర్ 4, బాల్‌రెడ్డి గల్లీలో విద్యుత్ తీగలు సగం తెగిపోయి ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

– షాపూర్‌నగర్,(ఆంధ్రజ్యోతి)